

విజయం మనదే : సీఎం జగన్ మోహన్‌రెడ్డితో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్

ఆనందోత్సాహం

- సీఎం జగన్ సభకు వేలాదిగా తరలివచ్చిన అభిమానులు
- జనసంద్రమైన గాజువాక
- ప్రియతమ నేత ప్రసంగానికి జనం కేరింతలు

గాజువాక/కూర్మన్నపాలెం: జనం..జనం.. ఎటుచూసినా ప్రభంజనం.. ప్రియతమ నాయకుడిని చూసిన ఉత్సాహం.. చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో చెబుతున్న ఆ మాటలు వింటే ఎనలేని ఆనందం.. నలువైపులా జయజయధ్వానాలు.. యువతరం కేరింతలు.. చిన్న పెద్ద తేడా లేదు.. అందరి మోములోను చెదరని దరహాసం.. ఆద్యంతం ఆనందోత్సాహం .. గాజువాకలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి బహిరంగ సభలో కనిపించిన దృశ్యమిది.

ఇసకేస్తే రాలనంత జనంతో పాత గాజువాక కిక్కిరిసింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నిర్వహించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బహిరంగ సభకు జనం పోటెత్తడంతో గాజువాక జన వాకగా మారిపోయింది. సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఫ్యాన్ గుర్తును చూపుతూ కనిపించగానే కదం తొక్కిన మహిళలు, యువతరం కేరింతల నడుమ ముఖ్యమంత్రి ప్రసంగం కొనసాగింది. పాత గాజువాకలోని 60 అడుగుల రోడ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు హాజరైన వేలాది మందితో జనసంద్రాన్ని తలపించింది. ఒకపక్క వుడా డబుల్ రోడ్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయం, మరోపక్క సెలెస్ట్ అపార్ట్‌మెంట్స్, ఇంకోపక్క పంతులుగారి మేడ వరకు జనం రోడ్లపై బారులు దీరారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు అశేష జనం తరలి రావడంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపైంది. ఈ స్పందన నేపథ్యంలో అమర్‌నాథ్ విజయం తథ్యమనిపిస్తోందని సభకు విచ్చేసిన పలువురు వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, విశాఖ సౌత్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్, విశాఖ మేయర్ గొలగాని హరివెంకట కుమారి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తిరెడ్డి, చింతలపూడి వెంకట్రామయ్య, మాజీ మేయర్ పులుసు జనార్దనరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, నాయకులు ఘట్టమని వెంకటేశ్వరరావు (జీవీ), తిప్పల దేవన్‌రెడ్డి, ఉరుకూటి అప్పారావు, మంత్రి రాజశేఖర్, పలువురు కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



సీఎం జగన్‌కు అభివాదం చేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు ఉరుకూటి అప్పారావు, మంత్రి రాజశేఖర్, మాజీ మేయర్ పులుసు జనార్దనరావు, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి



మేమంతా సిద్ధం : సీఎం జగన్ బహిరంగ సభకు వేలాదిగా హాజరైన జనం





మేమంతా మీ వెంటే : నినదిస్తున్న యువత



సంక్షేమ పాలనకే మా ఓటు : ఫ్యాన్ చూపుతున్న యువకులు



సభకు హాజరైన అమర్‌నాథ్ భార్య హిమగౌరి, సోదరి సురేఖ, ముఖ్య నాయకులు ఫరూఖీ, బోని శివరామకృష్ణ పల్లా చినతల్లి, యువశ్రీ, కార్పొరేటర్లు ఇమ్రాన్, భూపతిరాజు సుజాత



గానమధురిమ : గేయాలతో అలరించిన వంగపండు ఉష, చిత్రంలో మారుతి ప్రసాద్

జగన్ ప్రభుత్వం వచ్చాకే మా కుటుంబం బాగుంది



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక మా కుటుంబానికి సంక్షేమ పథకాలు వచ్చాయి. మా కుటుంబం బాగుంది. అవినీతికి తావు లేకుండా సచివాలయాల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అందిస్తున్న తీరు చాలా బాగుంది. జగన్ బాబే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుతున్నాం. అందుకే ఆయనకు మద్దతుగా సభకు వచ్చాం.

– పరిసింగి పార్వతి, సంజీవగిరికాలనీ, 65వ వార్డు

మా పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేశారు



ప్రభుత్వ పాఠశాలలు చూస్తుంటే ఆశ్చర్యంగా ఉంది. ఐదేళ్లలో ఇంత అభివృద్ధి గతంలో ఎన్నడూ చూడలేదు. మా పిల్లలు ఈ రోజున ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంగ్లిష్ మీడియంలో చదువుతున్నారంటే అది జగన్‌మోహన్‌రెడ్డి దయ వల్లనే. మా పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేశారు. అందుకే ఆయనే మళ్లీ సీఎంగా రావాలని కోరుతున్నాం.

– చెదల శేషగిరి, నెల్లిముక్కు

జగన్ ప్రభుత్వమే మళ్లీ రావాలి



ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చాలా బాగున్నాయి. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఆలోచించని విధంగా పేదల కోసం జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచించారు. సచివాలయాల ద్వారా పేదల గడప వద్దకే సంక్షేమ పథకాలను అందించారు. జగన్ ప్రభుత్వమే మళ్లీ రావాలనేది మాలాంటి వాళ్లందరి ఆకాంక్ష.

– గెద్దాడ అప్పలరాజు, సీకువానిపాలెం, 75వ వార్డు

వైద్యం బెంగ తీర్చేశారు



గతంలో అనారోగ్యం వస్తే ఆస్పత్రి కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. కానీ జగన్ ప్రభుత్వం వచ్చాక ఆస్పత్రులను బాగు చేశారు. డాక్టర్లు కూడా మా ఇంటికే వచ్చి చూస్తున్నారు, మందులిస్తున్నారు. సురక్ష శిబిరాలు పెట్టడంతో వైద్యపరీక్షలన్నీ ఉచితంగా చేయించుకున్నాం. అందరి ఆరోగ్యం కోసం ఆలోచించి వైద్యరంగానికి ఊపిరి పోశారు. ఆయన చల్లగా ఉండాలి. మా అందరి బాగు కోసం మళ్లీ గెలవాలి.

– అద్ది నాగమ్మ, కొంగపాలెం, 64వ వార్డు

కూటమి మేనిఫెస్టోను నమ్మలేం



ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టేలా ఉన్న కూటమి పార్టీల మేనిఫెస్టోలను మేం నమ్మలేం. పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తూ తన సంక్షేమ పథకాలతో ప్రజల ఆర్థిక భారాన్ని తొలగించారు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి. ఈ సారి కూడా ఆయన ఇచ్చిన మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేస్తారనే నమ్మకం ఉంది మాకు. అందరి సంక్షేమం కోసం మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రావాలని కోరుతున్నాం.

– వెంకటఅప్పారావు, యారాడ, 64వ వార్డు

క్లుప్తంగా

స్టీల్‌ప్లాంట్ డీఏవీలో ఫీజులు యథాతథం



సమావేశంలో పాల్గొన్న చైర్మన్, సభ్యులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ డీఏవీ పాఠశాలలో ప్లాంట్ ఉద్యోగుల పిల్లలకు ఫీజుల పెంపు లేదు. పాఠశాలలో జరిగిన లోకల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎల్ఎంసీ) కమిటీ చైర్మన్, స్టీల్‌ప్లాంట్ హెచ్ఆర్ జీఎం కె.సంజీవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు వేతన సవరణ జరిగే వరకు ఫీజుల పెంపు ఉండదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రీజినల్ డైరెక్టర్ మినూ అగర్వాల్ , ఎల్ఎంసీ సభ్యులు వేణుగోపాలరావు, వరప్రసాద్, జగ్గయ్యపేట డీఏవీ పాఠశాల ఆర్వో ఉమామహేశ్వరరావు, మాధారం స్కూల్ ఆర్వో జి.ఆర్.కె. ప్రసాద్, , ప్రిన్సిపాల్ నైసి షాజి, కేవీ ప్రిన్సిపాల్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

1180వ రోజుకు రిలే దీక్షలు



1180వ రోజు దీక్షా శిబిరంలో పాల్గొన్న నాయకులు

కూర్మన్నపాలెం: కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కుటిల నిర్ణయానికి కార్మికులు బలవుతున్నారని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థ ప్రగతి కోసం ఎన్నో సంవత్సరాలు కష్టపడిన కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చేలా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1180వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో పలువురు కార్మికులు, ఉక్కు నిర్వాసితులు పాల్గొని, నిరసన తెలిపారు.కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన పోలీసులు

గాజువాక : గాజువాకలోని వివిధ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన పోలీసులు మంగళవారం పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకున్నారు. జీవీఎంసీ గాజువాక జోనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ బూత్‌లో మొదటిరోజు 233 మంది ఓటు వేశారు. ఇక్కడ 300 మంది పోలీసులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది. ఈ పోలింగ్ బుధవారం కూడా కొనసాగుతుందని గాజువాక ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.లక్ష్మారెడ్డి తెలిపారు. మిగిలినవారు కూడా తమ ఓటు హక్కును ఉపయోగించుకోవచ్చని తెలిపారు.

తరలిన అభిమానగణం

- సీఎం జగన్ సభకు అన్ని ప్రాంతాల నుంచి ర్యాలీలు
- ఉత్సాహంగా హాజరైన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు



87వ వార్డులో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సభకు వెళ్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు



65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు ఆధ్వర్యంలో కాకతీయ జంక్షన్ నుంచి ముఖ్యమంత్రి సభకు పాదయాత్రగా వెళ్తున్న నాయకులు, మహిళలు

అభిమాన నేత.. సంక్షేమ సారథి జగనన్నను చూసేందుకు ప్రతీ అడుగు గాజువాక జంక్షన్ వైపే సాగింది. జయజయధ్వానాలతో పరిసరాలు దద్దరిల్లాయి. పాత గాజువాక జంక్షన్‌లో మంగళవారం నిర్వహించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. మార్గమంతా జగన్నినాదాలతో మార్మోగింది. బైక్‌ర్యాలీలు, పాదయాత్రలతో అంతటా సందడి నెలకొంది.

– కూర్మన్నపాలెం / పెదగంట్యాడ/ ఉక్కునగరం



ఉక్కునగరం నుంచి సావే బ్రహ్మయ్య, వై.మస్తానప్ప నేతృత్వంలో బైక్ ర్యాలీ



64వ వార్డు నుంచి ముఖ్యమంత్రి సభకు తరలివెళ్తున్న నాయకుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ధర్మాల శ్రీను



75వ వార్డు పెదగంట్యాడ జంక్షన్‌లో ర్యాలీని ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు గొందేశి శ్రీనివాస్‌రెడ్డి, సుమన్‌రెడ్డి



87వ వార్డులో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బొద్ద గోవింద్, ప్రగడ వేణుబాబు ఆధ్వర్యంలో సభకు వెళ్తున్న కార్యకర్తలు, అభిమానులు



86వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దామా సుబ్బారావు ఆధ్వర్యంలో సభకు వెళ్తున్న నాయకులు

ప్రచార పర్వం



వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మిని గెలిపించాలని కోరుతూ ప్రచారం చేస్తున్న 69వ వార్డు ఎస్సీ కాలనీకి చెందిన పి.నూకరాజు, ఈతలపాక మంగరాజు తదితరులు

– అక్కిరెడ్డిపాలెం



స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లోని షాపింగ్ కాంప్లెక్సుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు రావాడ శివ, ఎన్.రమేష్‌కుమార్, కె.అమ్మాజీ, కె.ప్రవీణ్ తదితరులు

– ఉక్కునగరం



వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దామా సుబ్బారావు సారథ్యంలో 86వ వార్డు వుడా నగర్ ఫేజ్-1 కాలనీలో ప్రచారం చేస్తున్న నాయకులు మాటూరి శ్రీనివాసరావు, నిర్మలమ్మ, పీఆర్ ఖాన్, పట్నాల రాజు తదితరులు

– గాజువాక

సీపీఎం అభ్యర్థి విస్తృత ప్రచారం

గాజువాక : గాజువాక నియోజకవర్గం సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు 69వ వార్డు షీలానగర్ ప్రాంతంలో మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎం.రాంబాబు, వై.సత్యవతి, ఆర్.కె.ఎస్.వి.కుమార్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న సీపీఎం అభ్యర్థి జగ్గునాయుడు



హోమ్ ఓటింగ్‌కు స్పందన



ఇంటినుంచే ఓటు వేస్తున్న షేక్ హుస్సేన్ బీ

తొలి రోజు వినియోగించుకున్న 78 మంది



హోం ఓటింగ్ అనంతరం సిరామార్కును చూపుతున్న వృద్ధ దంపతులు

గాజువాక/అక్కిరెడ్డిపాలెం: హోమ్ ఓటింగ్‌కు స్పందన లభించింది. 85 ఏళ్లు దాటిన వృద్ధులు, దివ్యాంగులు ఇంటినుంచి ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం కల్పించిన అవకాశాన్ని తొలిరోజు 78 మంది వినియోగించుకున్నారు. హోమ్ ఓటింగ్ కోసం గాజువాక నియోజకవర్గంలో 152 మంది దరఖాస్తు చేసుకోగా మొదటిరోజైన మంగళవారం సగం మందికి పైగా ఓటు వేశారు. ఈ అవకాశం బుధవారం కూడా ఉందని, అర్హులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని గాజువాక రిటర్నింగ్ అధికారి డి.లక్ష్మారెడ్డి కోరారు. 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం పరిధిలోని 5 బూత్‌లలో సుమారు 43 మంది తమ నివాసంలోనే ఓటు హక్కును వినియోగించుకున్నారని పోలింగ్ అధికారులు తెలిపారు.

వర్షంతో ఊరట



మేఘావృతమైన ఆకాశం



నడుపూరులో కురుస్తున్న వర్షం

పెదగంట్యాడ: భానుడి భగభగలతో అల్లాడుతున్న ప్రజలకు వర్షం ఊరటనిచ్చింది. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు వరుణుడి రాక ఉపశమనాన్నిచ్చింది. గాజువాక, పరిసర ప్రాంతాల్లో సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు వర్షం కురిసింది. సోమవారం రాత్రి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది.. ఆకాశం మబ్బులు కమ్ముకోవడంతో పెద్ద ఎత్తున ఈదురుగాలులు వీచాయి. వాతావరణం చల్లబడడంతో వేసవి తాపం నుంచి ప్రజలకు ఊరట లభించింది. మంగళవారం ఉదయం సుమారు గంట పాటు ఏకధాటిగా వర్షం పడడంతో రహదారులన్నీ జలమయమయ్యాయి. కాలువలు, గెడ్డలు పొంగి పొర్లాయి. మండలంలోని లోతట్టు ప్రాంతాలైన హౌసింగ్ బోర్డు కాలనీ, బర్మా కాలనీ, రామచంద్రనగర్, డెయిరీ కాలనీల్లో వర్షపునీరు ముంచెత్తింది.